# బ్రహ్మరాక్షసులు

"ఏ లక్షాధికార్నిగాని, కోటీశ్వరుణ్ణిగాని బ్రహ్మరాక్షసి పట్టగా చూశారా ? ఎట్లా చూస్తారు? బ్రహ్మరాక్షసులు దరిద్రుల్నీ, అమాయకుల్నీ ఆర్తుల్నీ పట్టి రక్తం పీల్చేస్తాయి." అన్నారు గురువుగారు.

"ఎంచేతండీ గురువుగారు ?" అన్నాం.

"దాని కెన్నికారణాలన్నా చెప్పొచ్చు. కష్టాలు ఒంటరిగా రావనీ, తగిలిన వేలుకే తగుల్తుందనీ వినలా... కాని ముఖ్యమైన కారణం ఒకటుంది—బుద్ధిమంతులు తెలుసు కోవాల్సిన కారణం. బ్రహ్మరాక్షసి స్వతహాగా ఎటువంటిదైతే కుంగిపోయినవాళ్ళ మీదికి వెళుతుంది!" అన్నారు గురువుగారు.

"అది పిరికిదై ఉండాలి... నీచమైనదయి ఉండాలి... నిజంగా బలం గలది కాదై ఉండాలి" అని రకరకాలుగా జవాబిచ్చాం.

గురువుగారు మా జవాబు లన్నిటికీ తల ఒగ్గారు.

"అయితే మరి; గురువుగారూ! ఈ బ్రహ్మరాక్షసులు చేసే దారుణకృత్యాలు అమాను షంగా ఉన్నాయే. ఇవి ప్రజల రక్తాన్ని ఇట్లా ఏర్లుగట్టి పారిస్తున్నాయే. ఇంత హింసాకాండ నడిపిస్తున్నాయే. ఇంత భీభత్సం కలిగిస్తున్నాయే. పిరికివాళ్ళకీ, బలహీనులకీ ఇంతశక్తి ఎట్లావస్తుందండీ ?" అని అడిగాం.

"చావు కళ్ళజూసే పిల్లిని చూశారా? ఎంత భీభత్సంగా తయారవుతుందో?" అన్నారు గురువుగారు.

"అటువంటి పిల్లికూడా కనపడినంత భీభత్సంగా ప్రవర్తించదే ?" అన్నాం.

"ఈ బ్రహ్మరాక్షసులకు పిరికితనంతోపాటు, అశక్తితోపాటు, దుర్జనత్వంతోపాటు ఇతర మద్దతుకూడా ఉంది." అన్నారు గురువుగారు.

"ఏమిటండీ ఆ మద్దత్తూ ?" అని అడిగాం.

"అది చెబితే వినవలసిందికాదు, చూడవలసిందే! రండి నా వెంట" అన్నారు గురువుగారు.

గురువుగారి వెంట బయల్దేరాం.

ఒకచోట భూతమాంత్రికులు పోగైఉన్నారు. వారినిచూస్తేనే మా ప్రాణాలు లేచివచ్చి నాయి. వారి బాలకాలూ, వేషభాషలూ ఎటువంటి పిశాచాలనైనా పారదోలేటందుకు తాహతు

గలవిగా కనిపిస్తాయి. వారి ధ్వజాలవారి ధ్వజాలమీద "ఉత్తిష్ఠంతు భూత పిశాచాః" అనీ "సర్వే జనా సుఖినో భవంతు" అనే పెద్ద అక్షరం పెద్ద అక్షరాల్లో ఉంది... బ్రహ్మరాక్షసుల బలం నిరూపించటానికి గురువుగారు మమ్మల్ని ఇక్కడ్కి ఇక్కడ కెందుకుతెచ్చారా అని మాలో మేం చాలా ఆశ్చర్యపడి పోయినాం.

మా విస్మయం గ్రహిస్తూ దా గ్రహించి గురువుగారు, "కాస్త వారి సంభాషణ ఆలకించండి" అన్నారు. గురువుగారి ఆదేశానుసారం అదేశానుసారం భూతమాంత్రికుల సంభాషణ చెవిఒగ్గి విన్నాం.

"వెనకటికీ ఇప్పటి కీ ఇప్పటికీ పరిస్థితులు మారాయి. మన బ్రహ్మరాక్షసులని మనం బలపరచాలి. వాళ్ళు మనవాళ్ళు వాళ్ళే వాళ్ళు. వాళ్ళే మనం. మనమే వాళ్ళు. మనం పోరాడవలసింది పైనుంచి ఆవాహన అయ్యే బ్రహ్మరాక్షసుల్తో బ్రహ్మరాక్షసుల్తో!" అంటున్నాడొక గణాచారి.

"నిన్ననే మన బ్రహ్మ రాక్షసిగారు బ్రహ్మరాక్షసిగారు నాతో ఏమని సెలవిచ్చారంటే ఈ వీర భేతాళరాయళ్ళను పరిపూర్ణంగా అంతమార్చటానికి కొన్ని ఆలోచనలు చేశామన్నారు" అన్నాడు మరో పిశాచ భయంకరుడు.

"ఇటువంటి బ్రహ్మరా క్షసులు బ్రహ్మరాక్షసులు మనవేపుండటం ఎంత మంచిదయిందిరా?" అన్నాడు మరో పిండె.

"అయ్యా గురువుగారూ గురువుగారూ, వీరెవరూ బ్రహ్మరాక్షసులను మారణహోమంచేసే ప్రయత్నంలో లేరే. ఇంతకన్నా పెద్ద కార్యక్రమంలో ఉన్నారా ఏమిటి? పైనుంచి ఆవాహన అయిన బ్రహ్మరాక్షసులు లున్నాయి లున్నాయటగా?" అన్నాం.

"అవును ఆవి యిక్కడ యిక్కడ బ్రహ్మరాక్షసుల అతిథులే. వాటి మారణ హోమంకూడా జరగవలసిందే. ఆ విషయం విషయం కూడా మన భూతమాంత్రికుల అభిప్రాయాలు విందాం, ఉండండి" అన్నారు గురువు గురువుగారు.

"వాళ్ళేమంటున్నారు? కాదిరా? పొండి అని అందరమూ ఒక్కసారి పెడబొబ్బపెడితే పుంజాలు తెంచుకుని పరిగెత్తరూ! అస్సలు? అసలు పోతామని వాళ్ళే అంటున్నారు. మనకెందుకొచ్చిన కంఠశోష? అసలు మనం మార్చేది మారణహోమం చెయ్యవలసింది ఈ భేతాళరాయళ్ళని?" అన్నాడు మరో చింపిరితల.

"ఎవరండీ ఈ భేతాళ్ళు భేతాళరాయళ్ళూ?" అన్నాం.

"వాళ్ళు బ్రహ్మరాక్షసుల్ని బ్రహ్మరాక్షసులను వేటాడేవాళ్ళే" అన్నారు గురువుగా.

"మరి వాళ్ళకూ వీళ్ళకీ వీళ్ళకూ తగువు ఏం?" అన్నాం.

"వాళ్ళు ముగ్గులేసి హిందీ హింరిసి హ్రీం హ్రాం హ్రూం అనరు. బ్రహ్మరాక్షసుల పీడకు గురి అయిన వాళ్ళదగ్గిరికిపోయి ధైర్యం ధైర్యం ఇస్తారు. వాటి నెదుర్కొనే సాధనాలు చెబుతారు.

"ఈ భేతాళరాయళ్ళ రాయళ్ళ మూలంగానే ప్రజలు నిష్కారణంగా అల్లాడి పోతున్నారు. ప్రజలు నోరుమూసుక్కూర్చుంటే కూర్చుంటే బ్రహ్మరాక్షసులకింత కోపం రాకపోను. "సర్వే జనా స్సుఖినో భవంతు" అనే మన నినాదానికి వీళ్ళు వ్యతిరేకంగా ఉన్నారు. "ఉత్తిష్ఠంతు భూత

పిశాచాః" అనేది మాత్రం మనదగ్గిర నేర్చుకున్నారు. భేతాళరాయుళ్ళు నశించాలి. దేశంలో శాంతి రావాలి." అన్నాడొక భూత మాంత్రిక శ్రేష్ఠి.

"వీళ్ళు చెప్పే ముక్కలో అర్థం ఉందాండి గురువుగారూ? బ్రహ్మరాక్షసిని చంపిన కొద్దీ దాని బలం హెచ్చిపోతుందంటాడేమిటి యీ అబ్బి?" అన్నాం.

"అంతే వాళ్ళ ముక్కల్లో వున్న అర్థం" అన్నాడు గురువుగారు.

"అయితే గురూజీ, మాకు ఒక బ్రహ్మరాక్షసిని చూపిస్తారా. అని అడిగాం.

"ఒకటేమిట్రా? వంద చూపిస్తాను. రండి నావెంట" అన్నారు గురువుగారు.

ఒక బ్రహ్మరాక్షసిని ఇద్దరు పట్టుకొచ్చి కారులో ఎక్కిస్తున్నారు. "సీ, యెదవా! సగం బుద్ధీ అయిన యేశావుకావు. సరిగా పట్టుకోలేవేం?" అంటున్నది పప్పుజారినట్టు జారుతూ.

ఇంకోచోట ఇంకో బ్రహ్మరాక్షసి ఒక బోగందాని ఒళ్ళో మొహంపెట్టి వెక్కివెక్కి ఏడుస్తూ "నూ రేపిల్లావంటే సచ్చిపోతానే!" అంటున్నది.

మరోచోట మరో బ్రహ్మరాక్షసి తన యాభైవేల రూపాయల కారులో వెనకాలసీటులోకి గుర్రపిల్లనెక్కిస్తు "బద్దరం బద్దరం" అని కేకవేస్తున్నది.

మేం ఆశ్చర్యంతో నిర్ఘాంతపడి, "ఇవేనా గురూజీ బ్రహ్మరాక్షసులు!" అని అడిగాం.

"ఇవి బ్రహ్మరాక్షసులు కాకపోతే బ్రహ్మరాక్షసి అనేది ఎక్కడా లేదు" అన్నారు గురువుగారు.

"దయ్యం అబద్ధం. దయ్యాన్నికొట్టే దెబ్బలు నిజం" అన్నాడు మాలో ఒకడు.

"గంగానమ్మ జాతర్లల్లేనే ఈ బ్రహ్మరాక్షసి కొలుపులుకూడా ఆచారంగా సాగుతున్నాయి. ఒక్క శాసనంతో రెండూ చెల్లూ!" అన్నాడు మాలో మరొకడు.

"ఆ శాసనం జరక్కుండా అడ్డపడేవే బ్రహ్మరాక్షసి. ఇప్పుడు చెప్పండి బ్రహ్మరాక్షసి నిజమా, అబద్ధమా?" అన్నారు గురువుగారు.

మేం ఆలోచనలో పడ్డాం.

ప్రచురణ: దుక్కిటెద్దు కథల సంపుటిలో,
జయాపబ్లికేషన్స్, విజయవాడ.